ప్రకాశం జిల్లా                                                                                   తేది:13.08.2024

సింగరాయకొండ సమీపంలోని జరిగిన ప్రమాద స్థలాన్ని స్వయంగా పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు, ప్రమాద కారణాలపై ఆరా... రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ

వాహనచోదకులు వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి వాహనాలు నడపాలి, రహదారి భద్రత సూత్రాలను పాటిస్తూ  సురక్షితంగా, క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలి.

సింగరాయకొండ నేషనల్ హైవే మీద పోలేరమ్మ గుడి ఎదురుగా ఎమర్జెన్సీ లాండింగ్  పాయింట్ వద్ద మంగళవారం సుమారు *2:30* నిమిషాల సమయంలో*(AP37CW 2737)* గల కారు రోడ్డు ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు, కారణాలను మరియు పరిస్థితిని నిశితంగా సమీక్షించి రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ ప్రమాద ఘటనపై రోడ్డు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం అందిన వెంటనే స్పందించి సంఘటన ప్రదేశానికి చేరుకొని గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించామని తెలిపారు. సింగరాయకొండ నేషనల్ హైవే మీద పోలేరమ్మ గుడి ఎదురుగా ఎమర్జెన్సీ లాండింగ్ పాయింట్ సుమారు *2:30* నిమిషాల సమయంలో*(AP37CW 2737)* గల కారు తిరుపతి నుండి నర్సాపురం వెళుతున్న క్రమంలో ల్యాండింగ్ మధ్యలో ఉన్న డివైడర్ రాళ్లని ఢీకొట్టగా ఒక రాయి రోడ్డుకు మధ్యలోకి వచ్చినది. రాయిని తొలగించే సమయంలో *(AP16TJ3757)* గల టెంపో వెహికల్ ఆ రాయిని ఢీకొని తిరగపడింది. గాయపడిన వారిని అంబులెన్స్ లో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కి పంపటం జరిగింది.

ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను డేంజర్ స్పాట్లను గుర్తించి లోపాలను అన్ని శాఖల సహకారంతో సరిదిద్దుతామని, రోడ్డు భద్రతా ప్రమాణాలపై వాహనదారులకు, ప్రజలకు  తరచూ అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేస్తామని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పక పాటించాలని, డ్రైవర్లు వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి పరిమితమైన వేగంతో వెళ్ళాలని, రహదారి భద్రత సూత్రాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలు, యాత్రికులు ప్రతి ఒక్కరూ ప్రయాణ జాగ్రత్తలు పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సహనంతో ఉండి సురక్షితంగా, క్షేమంగా గమ్యాన్ని చేరాలని కోరారు.





